ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం 23-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :173 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

## సీఎం మార్పు వార్తలు..

**వారిని కలిసేందుకే జైలుకెళ్లిన డీకే: కేంద్రమంత్రి**



- ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీకే, సిద్దరామయ్య ఇద్దరూ తమ బలాలను నిరూపించుకోవడానికి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో మునిగిపోయారని అన్నారు.

2లో..

## జీ-20 సమ్మిట్‌లో..

## 'మెలోడీ' మూమెంట్



2లో..

- అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకున్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు.
- ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు 'మెలోడీ ' పేరుతో నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి.
- దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జీ20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సు కు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు.

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి నాణ్యత..

**ఆంక్షలు కఠినతరం**



## పెన్నే కదా అని మన్ను కప్పితే గన్ అయి..

## గడీలను కూల్చింది: సీఎం రేవంత్



హైదరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. "ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైంది. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచింది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం జరిగింది. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులు. ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకం"అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో



2లో..

## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం



## జల వనరులపై జగన్‌ది కపట ప్రేమ: మంత్రి నిమ్మల రామానాయుడు

- కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.
- ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు.

## భారీ భూ కుంభకోణంపై

**భాజపా ఎందుకు స్పందించటం లేదు: హరీశ్‌రావు**

- పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.





- హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో..

## ఓఆర్ఆర్‌పై దారుణం..

**దైవదర్శనానికి వెళ్తూ మృత్యు ఒడికి**



2లో



## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.. గ్రామస్థులతో ముఖాముఖి

- కుప్పం గ్రామీణం: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు.
- పెద్దవంకలోని చెక్ డ్యామ్‌లో బోటులో ప్రయాణించి శ్రీ కనకనాశమ్మ ఆలయానికి చేరుకున్నారు.
- అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కాసేపు తమిళంలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు.

## ఉప ఎన్నికలు వస్తే.. మళ్లీ పోటీ చేస్తా: కడియం శ్రీహరి

హనుమకొండ: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఈ నెల 23వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.



# సంపాదకీయం

## ప్రమాదంలో ప్రజాస్వామ్య శ్వాసకోశాలు

మీరు ఆ ప్రసంగాన్ని వింటే ఆ మాటలు బాల్‌గంగాధర్ తిలక్‌వో, జవహర్‌లాల్ నెహ్రూవో, జయప్రకాశ్ నారాయణ్‌వో లేదా నెల్సన్ మండేలావో అయివుండొచ్చని భావిస్తారు. అయితే మీరు పొరపడ్డారు. ఆ వక్త సాక్షాత్తు గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.

ఆ ప్రసంగం విలేఖర్లకు వీనుల విందుగా ఉంటుందేమో?! గత పదకొండు సంవత్సరాలుగా విలేఖర్ల సమావేశంలో పాల్గొనేలా ప్రధానమంత్రిని అంగీకరింప చేసేందుకు వారు చేయని ప్రయత్నం లేదు కదా. విఫల మనోరథులు అయిన పాత్రికేయులు ఎట్టకేలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెలువరించిన ఆ ప్రసంగాన్ని విని సహజంగానే ఆనందభరితులయివుంటారు. ప్రత్యక్ష ప్రసారమయ్యే పత్రికా గోష్ఠిలో విలేఖర్లు అడిగే ప్రశ్నలకు సమాధానమివ్వకూడదన్న తన దృఢ సంకల్పాన్ని ప్రధానమంత్రి ఎట్టకేలకు సడలించుకున్నారేమోనన్న ఆశాభావం సైతం వారి మనస్సుల్లో తటిల్లమని ఉంటుంది. తాము ఇక నిరంతరం జాగ్రత్తగా ఉండవలసిన అవసరం లేదని, తమ అభిప్రాయాలను 'ఒక వైపు' లేదా 'మరో వైపు' అనే పదబంధాలతో వివరిస్తూ సమతుల్య సంపాదకీయాలు రాయవచ్చనే భరోసాను సంపాదకీయ రచయితలకు ప్రధానమంత్రి ప్రసంగం కలిగిస్తున్నది. ఆయన మాటలు వ్యంగ్య చిత్రకారులకు కూడా ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి. 'ఎవరినీ వదలవద్దు, ప్రధానమంత్రిని సైతం విడిచి పెట్టవద్దు' అన్న వివేకవంతమైన మాటలను గుర్తు చేసుకుంటూ కార్టూనిస్టులు తమ పెన్సిళ్లకు పదునుపెడతారు. అవి జాలువార్చిన గీతలు, వ్యాఖ్యలు ప్రజలు తమ పాలకుల అవివేకానికి, అధికార ఔద్ధత్యానికి పగలబడి నవ్వుకునేలా చేస్తాయి. 'పాఠక మహాశయా, నన్ను క్షమించు నేను ఏమి చేస్తున్నానో నాకు తెలుసు' అన్న ప్రార్థనతో సమాజ యథార్థాలను ఎత్తిచూపిన వార్తలు, వార్తా వ్యాఖ్యలు అనేకాన్ని చెత్తబుట్ట పాలు జేసిన ఎడిటర్లకు ఆ మాటలు తమ అసలు విధ్యుక్త ధర్మ నిర్వహణకు ప్రోత్సాహకరమైన పిలుపు అవుతాయి. నరేంద్ర మోదీ మాటలు నిజంగా చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి, సందేహం లేదు. రామ్‌నాథ్ గోయెంకా (1904%–%1991) ఔదలదాల్చిన ఆదర్శం సాహసోపేత పాత్రికేయం (%జీశీబతీఱఖశ్రీఱంఎ శీట జశీబతీఖస్త్రవ%). ఆ ఆదర్శమే ఆయన నెలకొల్పిన వార్తపత్రికకు మార్గదర్శక ధర్మసూత్రమయింది. ప్రతి రోజూ ఆ పత్రిక మాస్ట్ హెడ్‌లో భాగంగా ఉంటోంది. రామ్‌నాథ్ గోయెంకాను కొనియాడుతూ ప్రధాన మంత్రి ఇలా ఉద్ఘాటించారు: 'రామ్‌నాథ్ గోయెంకా బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దృఢవైఖరితో వ్యవహరించారు. బ్రిటిష్ వారి ఆదేశాలను పాటించడం కంటే తన పత్రికను మూసివేసేందుకే ప్రాధాన్యమిస్తానని ఆయన ఒక సంపాదకీయంలో స్పష్టం చేశారు. అదే విధంగా, మన దేశాన్ని ఎమర్జెన్సీ రూపంలో దేశాన్ని బానిసత్వ అంధకారంలోకి నెట్టివేసినప్పుడు కూడా రామ్‌నాథ్ గోయెంకా నాటి పాలకులపై రాజీలేని పోరాటం చేశారు. ఎమర్జెన్సీ విధించి యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ ఏడాది జూన్‌లో దేశ ప్రజలు అందరూ ఆ చీకటి రోజులు గుర్తు చేసుకున్నారు'.

బాగా చెప్పారు. అయితే నేటి పత్రికా రంగంలో ఉన్న వాస్తవ పరిస్థితులు ఏమిటి? భారతదేశ ప్రముఖ వార్తా పత్రికలు భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రభవించినవే. ఆ మహోన్నత పోరాట లక్ష్యాలు, ఆదర్శాలతో స్ఫూర్తి పొందినవే. పత్రికారంగం పరిస్థితులకు అద్దం పట్టే గోది మీడియా (ప్రభుత్వ పక్షపాతంతో వ్యవహరించే పత్రికలు, ఛానెల్స్) అనే పదాన్ని సృష్టించవలసిన అవసరం 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశం కల్పిస్తుందని నాటి త్యాగధనుల తరం ఊహించి ఉండదు. అసంఖ్యాక పాఠకులు, వీక్షకులు చదవడానికి, చూడడానికి తిరస్కరిస్తున్నప్పటికీ అనేక వార్తా పత్రికలు, టీవీ ఛానెల్స్ ప్రభుత్వ అండదండల పుణ్యమా అని ఇంకా పచ్చగా వర్ధిల్లుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: 'రామ్‌నాథ్ గోయెంకా సదా సత్యం పక్షాన నిలబడ్డారు. తనను వ్యతిరేకిస్తున్నవారు ఎంత శక్తిమంతులు అయినప్పటికీ తన విధ్యుక్త ధర్మ నిర్వహణకే ఆయన అధిక ప్రాధాన్యమిచ్చారు'. పత్రికా వార్తలు ఒకప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి దోహదం చేసేవిగా ఉండేవి. ఇప్పుడు భిన్నమైన వార్తలు పత్రికల గురించి వినవస్తున్నాయి. ఉదాహరణకు ఒక ఎడిటర్ గురించి వినవచ్చిన వార్తను చూడండి: తాను పనిచేస్తున్న పత్రిక యాజమాన్యంతో ఆయన కుదుర్చుకున్న కాంట్రాక్టు ముగిసేందుకు ఇంకా చాలా కాలం ఉంది. అయితే ఒక రోజున ఉన్న పాటుగా ఆయనకు మిగతా కాంట్రాక్టు కాలపు వేతన భత్యాల మొత్తానికి సంబంధించిన చెక్ అందింది. అదే రోజు సాయంత్రానికి బాధ్యతలను కొత్త ఎడిటర్‌కు అప్పగించి ఇంటికి వెళ్లిపోవాలని యాజమాన్యం నుంచి ఆదేశమూ జారీ అయింది. ఒక టీవీ యాంకర్‌కు విశేష వీక్షకాదరణ ఉన్నది. ఆయన పనిచేస్తున్న టీవీ ఛానెల్ యాజమాన్యం మారింది, ఆ యాంకర్‌ను ఆ సంస్థ నుంచి పంపించివేశారు. ఈ ఉదంతాన్ని అర్ధరాత్రి తిరుగుబాటుగా మీడియా వర్గాలలో చెప్పుకున్నారు. ఇంకా ఎంతోమంది ప్రముఖ పాత్రికేయులకు అంతకంటే దిగ్భ్రాంతికరమైన అనుభవాలు ఎదురయ్యాయి. గత పది సంవత్సరాలలో ప్రఖ్యాత పాత్రికేయులు ఎందరో తమ ఉద్యోగాన్ని కోల్పోయారు. ఇప్పటికీ వారిలో చాలామంది ఉద్యోగాన్వేషణలోనే ఉన్నారు!

కొద్ది రోజుల క్రితం న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఒక సమావేశం గురించి యశ్వంత్ సిన్హా ఒక ఆసక్తికరమైన విషయాన్ని చెప్పారు. ప్రెస్ క్లబ్ ఆహ్వానంపై సిన్హా అక్కడకు వెళ్లి ఒక ప్రసంగాన్ని వెలువరించారు. ప్రసంగం అనంతరం పాత్రికేయులతో ఆయన పిచ్చా పాటీ చేశారు. ఆ సందర్భంగా ఆయన తాను అప్పుడప్పుడు చేస్తున్న ప్రకటనల గురించి ఎలాంటి వార్తలు రావడం లేదని మృదువుగా మందలించారు. ఆయన మాటతో ప్రతి ఒక్కరూ మౌనం వహించారు. చివరకు ఒక యువ పాత్రికేయుడు ఇలా అన్నాడు: 'యశ్వంత్ సిన్హా గారూ, మీ ప్రకటనలపై నేను వార్తలు రాస్తాను. నేను గనుక ఉద్యోగాన్ని కోల్పోతే, నాకు మరెక్కడైనా ఒక ఉద్యోగాన్ని ఇప్పించగలరా?'. యశ్వంత్ సిన్హా దిగ్భ్రాంతి చెందారు.. తేరుకొని మెల్లగా ఆ పాత్రికేయుడుతో ఇలా అన్నారు: 'మీరు మీ ఉద్యోగాన్ని కాపాడుకోండి'.

నేను ఒక సాయంత్రం ఒక చిన్న రెస్టారెంట్‌కు పాత్రికేయ మిత్రుడు ఒకరితో కలిసి డిన్నర్‌కు వెళ్లాను. మేము విందులో ఉండగా రాత్రి పదిగంటల సమయంలో ఆ పాత్రికేయుడికి అతని కార్యాలయం నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తక్షణమే ఇంటికి వెళ్లాలని, అక్కడ ఒబి వ్యాన్ వేచి ఉన్నదని, ముందుగా సిద్ధం చేసి ఉన్న ఒక ప్రకటనను చదవాలనేది ఆయనకు అప్పగించిన పని. ఈ సందేశమందిన వెన్వెంటనే నా పాత్రికేయ మిత్రుడు ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. 'ఇప్పటికే గృహానికి చేరిన మరో విలేఖరికి ఆ బాధ్యత అప్పగించండి అని మీ బాస్‌కు చెప్పవచ్చు కదా' అని నేను అన్నాను. 'నా తల్లిదండ్రులు వృద్ధులు. నా పై ఆధారపడి ఉన్నారు. పైగా నేను చెల్లించవలసిన రుణాలు కూడా ఉన్నాయి' అంటూ నా మిత్రుడు విధి నిర్వహణకు వెళ్లిపోయాడు. కొంతమంది పాత్రికేయులు అత్యాశాపరులు. వారే వృత్తి జీవితంలో వృద్ధి చెందుతూవుంటారు. ఈ అత్యాశాపరులు విచిత్రమైన వార్తలు సృష్టిస్తారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారతీయ నావికాదళ యుద్ధ నౌకలు కరాచీని దిగ్బంధం చేశాయని, భారత సైనిక దళాలు కరాచీ నగరంలో ప్రవేశించేందుకు సంసిద్ధంగా ఉన్నాయనే వార్తలను ప్రసారం చేయడం ఇందుకు ఓ ఉదాహరణ. యశ్వంత్ సిన్హా, నేను చెప్పిన ఉదంతాలు, ఇంకా మీరు విన్నవీ పత్రికారంగంలో ఎల్లెడలా పరివ్యాప్తమై ఉన్న భయోత్పాత పరిస్థితులను వెల్లడిస్తున్నాయి. విశ్వసనీయమైన వ్యక్తులు నాకు చెప్పిన, నేను స్వయంగా తెలుసుకున్న కొన్ని విషయాలను వెల్లడిస్తాను: అగోచర సెన్సార్ అనుక్షణమూ పనిచేస్తూ ఉన్నదిబీ ప్రధాన వార్తాపత్రికలు, టీవీ ఛానెల్స్ అన్నీ 24x7 పర్యవేక్షణలో ఉన్నాయిబీ ఎడిటర్లకు ఫోన్ కాల్స్ వెళ్లుతున్నాయిబీ ఏవి ప్రచురించాలో, ఏవి ప్రచురించకూడదో సలహాలు లేదా సలహాపూర్వక సూచనలు ఇవ్వడం జరుగుతోందిబీ పాటించని వారికి సమస్యలు, ఇబ్బందులు తప్పడం లేదు. ఇదీ మీడియా పరిస్థితి, నన్ను నమ్మండి.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో విడుదల చేసింది. సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు చేస్తూ జీవో ఇచ్చింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది.

కులగణన ఆధారంగా వార్డు సభ్యుల ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. కులగణన ఆధారంగా బీసీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేయనున్నారు. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయనున్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియాకం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఛైర్మన్లను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కల్యాణం శివశ్రీనివాసరావు
ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ ఛైల్డ్ లేబర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సత్యనారాయణ రాజు
ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్ ఛైర్మన్‌గా విక్రమ్
ఉర్దూ అకాడమీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మౌలానా షిబిలీ
ఫిషర్‌మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఛైర్మన్‌గా రామ్‌ప్రసాద్
పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా మధుబాబు
స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా శంకర్‌రెడ్డి
కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మిన్నప్ప
స్టేట్ షేక్, షీక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా ముక్తియార్
భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వెంకటేశ్వరరాజు
పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా వీరభద్రరావు నియమితులయ్యారు.

## ఉప ఎన్నికలు వస్తే.. మళ్లీ పోటీ చేస్తా: కడియం శ్రీహరి

మొదటి పేజీ తరువాయి

ఈ నోటీసులపై మరింత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. స్పీకర్ ఇచ్చిన సమయంలోగా వివరణ ఇస్తానని వెల్లడించారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు."నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నాను. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కడియం శ్రీహరి భయపడడు. ఉప ఎన్నికలు వచ్చిన పక్షంలో కచ్చితంగా మళ్లీ పోటీ చేస్తా. ప్రజలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం నాకు ఉంది" అని కడియం అన్నారు.

## జల వనరులపై జగన్‌ది కపట ప్రేమ: మంత్రి నిమ్మల రామానాయుడు

మొదటి పేజీ తరువాయి

పాలకొల్లు: కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు. జలవనరులపై ఇప్పుడు ప్రదర్శిస్తున్న కపట ప్రేమ అధికారంలో ఉన్నప్పుడు ఏమైందని మండిపడ్డారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ వాటాగా 512 టీఎంసీలు, తెలంగాణ వాటాగా 299 టీఎంసీలు వాడుకునే విధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడింది చంద్రబాబేనని గుర్తు చేశారు.

"2020లో అక్టోబర్‌లో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ ప్రాజెక్టుల నీటి వాడకంపై పునఃసమీక్ష చేయాలని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ కోరారు. ఆ భేటీలో జగన్ మౌనంగా ఉండి రాష్ట్రానికి అన్యాయం చేశారు. కృష్ణా జలాల ట్రైబ్యునల్–2 గెజిట్ నోటిఫికేషన్ 2023లో విడుదలైంది. అంటే అపెక్స్ కౌన్సిల్ భేటీలో తీసుకున్న నిర్ణయం ఆమోదానికి మూడేళ్లు పట్టింది. భేటీ తర్వాత మూడేళ్లపాటు జగన్ పట్టించుకోలేదు. గెజిట్ నోటిఫికేషన్‌కు ముందే సుప్రీం కోర్టులో జగన్ ఎందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయలేదు?

2023 అక్టోబర్ 6న గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన రోజునే ప్రధానిని కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లుతోందని ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? 2014–19 మధ్య కాలంలో రాయలసీమకు రూ.12 వేల కోట్లు ఖర్చు పెడితే.. 2019–24 మధ్య కాలంలో కేవలం 2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి జగన్ దగా చేశారు. 5 ఏళ్లలో చేయలేని హంద్రీనీవా పనులకోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూ.3860 కోట్లు ఖర్చు చేసింది. మండు వేసవిలోనూ రాయలసీమలోని జలాశయాలు జలకళతో ఉండటం చంద్రబాబు కృషికి నిదర్శనం" అని రామానాయుడు అన్నారు.

## ఓఆర్‌ఆర్‌పై దారుణం.. దైవదర్శనానికి వెళ్తూ మృత్యు ఒడికి

మొదటి పేజీ తరువాయి

శంషాబాద్: దైవ దర్శనానికి బయలుదేరిన ఓ వ్యక్తిని మృత్యువు కబళించింది. ఈ హృదయ విదారక ఘటన శంషాబాద్ మున్సిపల్ పరిధి పెద్దగోల్కొండ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్‌కు చెందిన కాముని భరత్ (26) అవివాహితుడు. తన కారులో ముగ్గురు బంధువులను తీసుకొని కొల్లాపూర్‌నకు దైవ దర్శనానికి ఓఆర్‌ఆర్ మీదుగా బయలుదేరాడు. పెద్దగోల్కొండ ఎగ్జిట్ సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ట్రక్కు కారును ఢీకొట్టి వెళ్లిపోయింది. రోడ్డు మధ్యలో ఆగిన కారును పక్కన తీసేందుకు ముగ్గురు నెడుతుండగా భరత్ స్టీరింగ్ తిప్పుతున్నాడు. ఈక్రమంలో మరో ట్రక్కు వేగంగా ఢీకొట్టి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన భరత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ముగ్గురికి తృటిలో ప్రమాదం తప్పింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.. గ్రామస్థులతో ముఖాముఖి

మొదటి పేజీ తరువాయి

కుప్పం గ్రామీణం: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దవంకలోని చెక్ డ్యామ్‌లో బోటులో ప్రయాణించి శ్రీ కనకనాశమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కాసేపు తమిళంలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం నాయనూరు, దాసేగౌనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. కుప్పం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడా పీడీ వికాస్ మర్మత్, తెదేపా మండల అధ్యక్షుడు రాజగోపాల్‌తో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీ-20 సమ్మిట్‌లో.. 'మెలోడీ' మూమెంట్

మొదటి పేజీ తరువాయి

భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు . అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు 'మెలోడీ ' పేరుతో నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జీ20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సు కు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోదీ, మెలోని ఎదురుపడడంతో వారు చిరనవ్వులు చిందిస్తూ.. ఆత్మీయంగా పలకరించుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 2023 డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్28' సదస్సు సందర్భంగా మొదటిసారి మోదీ, మెలోనీ సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోదీతో తీసుకున్న స్వీయ చిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అప్పటి నుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. గతేడాది ఇటలీలో జరిగిన సదస్సులోనూ మెలోని మోదీతో తీసుకున్న సెల్ఫీని షేర్ చేశారు.

దేశానికి ఎంత చేయగలనో అంతా చేశా

సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోదీకి నమస్కరిస్తూ.. స్వాగతం పలికారు. జీ7 సదస్సు లో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో రక్షణ, అణు ఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

## సీఎం మార్పు వార్తలు..

### వారిని కలిసేందుకే జైలుకెళ్లిన డీకే: కేంద్రమంత్రి

మొదటి పేజీ తరువాయి

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ తమ బలాలను నిరూపించుకోవడానికి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో మునిగిపోయారని అన్నారు. అందులో భాగంగానే డీకే శుక్రవారం బెంగళూరు సెంట్రల్ జైలుకు వెళ్లి.. అక్కడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వినయ్ కులకర్ణి, వీరేంద్ర పప్పీని కలిశారన్నారు. సీఎం పీఠం దక్కాలంటే ఎమ్మెల్యేల మద్దతు ఉండాలి కాబట్టి.. ఇన్ని రోజులు వారిని కలవని ఉపముఖ్యమంత్రి ఇప్పుడు జైలుకెళ్లి మరీ పలకరించారని జోషి అన్నారు.

"ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను రాజీనామా చేయాలని అడిగినప్పుడల్లా ఆయన ఎమ్మెల్యేలలో ఎంత మద్దతుందని శివకుమార్‌ను అడుగుతున్నారు. సీఎం పదవికి ఓటు వేసే సందర్భంలో ఎమ్మెల్యేల మద్దతు ఉపయోగపడుతుంది. అందుకే డీకే ఎక్కువమంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలలో బిజీగా ఉన్నారు" అని ప్రహ్లాద్ జోషి అన్నారు. ఆయన మాటలపై శివకుమార్ మద్దతుదారు, కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.సి. బాలకృష్ణ స్పందిస్తూ..డీకేకు తన సొంత బలం, సామర్థ్యాలు ఉన్నాయన్నారు.

'ప్రజాస్వామ్యం అంటే ఇలా పనిచేయాలి'.. శశి థరూర్ ఆసక్తికర పోస్ట్

తనకున్న మద్దతును దిల్లీలో ప్రదర్శించడం లేదా గొడవలు సృష్టించడం వంటి అవసరం శివకుమార్‌కు లేదని.. ముఖ్యమంత్రి విషయంలో పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. సీఎం పదవి కోసం ఆయన ఏ ఎమ్మెల్యేనూ మద్దతు అడగలేదన్నారు. కాగా ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి శుక్రవారం బెంగళూరులో వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే రాష్ట్ర రాజధానిలోనే ఉన్నారు. నేడు ఆయన సిద్ధరామయ్య, శివకుమార్‌లతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది.

## భారీ భూ కుంభకోణంపై

### భాజపా ఎందుకు స్పందించటం లేదు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పారిశ్రామిక అవసరాల కోసం 50–60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

" భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100% నుంచి 200% అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు? 7 రోజుల్లో ఆమోదాలు? 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ? ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన ప్రక్రియ? రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారు.

మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే ప్రక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్‌ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## కొత్త లేబర్ కోడ్‌ల ప్రభావం మాపై ఉండదు: జొమాటో, స్విగ్గీ

బెంగళూరు: కొత్త లేబర్ కోడ్‌ల అమలు వల్ల దీర్ఘకాలంలో తమ వ్యాపారాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని ఫుడ్ డెలివరీ సంస్థలు జొమాటో, స్విగ్గీ ధీమా వ్యక్తం చేశాయి. తమ ఆర్థిక పనితీరు ఏమాత్రం దెబ్బతినే ప్రమాదం లేదని స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నాయి.

కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం.. గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల సేవలను ఉపయోగించుకున్న సంస్థలు వారికి పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సామాజిక భద్రత పథకాలు అందించాల్సి ఉంటుంది. అలాగే వాళ్లకు ఆధార్ అనుసంధాన విశిష్ట గుర్తింపు సంఖ్య లభిస్తుంది. తద్వారా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లినా సంక్షేమ పథకాలు, సేవలు పొందవచ్చు. అగ్రిగేటర్లు తమ వార్షిక టర్నోవర్‌లో 1–2%(కార్మికులకు చెల్లించే మొత్తంలో 5% వరకు) సామాజిక భద్రత నిధికి కేటాయించడం తప్పనిసరి. ఈ ప్రభావం జొమాటో, స్విగ్గీ, జెప్టో, అర్బన్ కంపెనీ, ఉబర్, ర్యాపిడో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలపై ఉంటుంది.

గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు బీమా ధీమా

కొత్త కోడ్‌ల వల్ల గిగ్ వర్కర్ల విషయంలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన నియమ నిబంధనలు అమల్లోకి వస్తాయని జొమాటో తెలిపింది. దీని వల్ల తమ వ్యాపారాలు మరింత సులభం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా కార్మికులందరికీ సామాజిక భద్రత, న్యాయం అందించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం శుక్రవారం నుంచి అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు సకాలంలో వేతనాలు చెల్లిస్తూ ఆర్థిక భద్రత కల్పించనున్నట్లు పేర్కొంది.

# నూతన కార్మిక కోడ్ చట్టాలను రద్దు చేయాలి

- కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే నూతన కార్మిక కోడులు
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



ఇది కథ నిజం న్యూస్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మార్చే విధంగా నూతన కార్మిక కోడులను దేశంలో అమలు చేస్తుందని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. నూతన కోడ్ల అమలును నిరసిస్తూ రానే మద్రాస్ లిమిటెడ్ పరిశ్రమ గేటు వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వతంత్రం రాక ముందు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించుకుంటే పార్లమెంట్లో ఎలాంటి చర్చ జరపకుండా స్థాయి సంఘాలు ఏర్పాటు చేయకుండా భారత కార్మిక వర్గం భద్రతను వదిలేసి కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కౌంటర్ బోర్డు అధికారలను తొలగించింద ని అన్నారు. పర్మినెంట్ కార్మికుల అనే విధానం లేకుండా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో కార్మికులను రిక్రూట్మెంట్ చేసుకోవచ్చని కోడూలో ఉందని అన్నారు కార్మిక రక్షణ కవచాలను ఈ ఎస్ ఐ,పి ఎఫ్ యజమానుకు వదిలి వేసిందని అన్నారు. రైతాంగ పోరాటం స్ఫూర్తి తీసుకొని నూతన కార్మిక కోడ్ చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ చంద్రశేఖర్ రెడ్డి వెంకట్రావు బిక్షపతి సాజిద్ యాదగిరి ఎల్లయ్య రంగు శ్రీనివాస్ ఎన్ లక్ష్మణ్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు సీమంతాలు

- సూపర్వైజర్ - జ్ఞానసుందరి
- ఏసీడీపీఓ - సీతారాములు



ఇది కథ నిజం న్యూస్

మండల పరిధిలోని తాళ్లపాయ పంచాయతీలోని రింగిరెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ జ్ఞానసుందరి, ఏసిడిపిఓ సీతారాములు ఆదేశాల మేరకు శనివారం రోజున స్థానిక అంగన్వాడీ టీచర్ కొండ్రు రాజేశ్వరి ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గర్భిణీలు పాటించాల్సిన నియమాలు మరియు బాలింత తల్లులు తీసుకొనే పౌష్టిక ఆహారాలు తిను బండారాలు, పాలు ,పండ్లు ముఖ్యంగా శుభ్రతలు గురించి అవగాహన కల్పించి పిల్లలతో ముచ్చటించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్ఞానసుందరి, ఏసీడీపీఓ సీతారాములు ,అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి,వసంత సీతలక్ష్మి, రమణ, ఆయా బుచ్చమ్మ పాల్గొన్నారు

# గజ్వేల్ ప్రాంతంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

- కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ కి వినతిపత్రం అందజేస్తున్న
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

ఇది కథ నిజం న్యూస్

గజ్వేల్ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రిని, కార్యాలయం ఏర్పాటు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ కి వచ్చిన కార్మిక మరియు ఉపాధి శాఖ మాత్యులు, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి వివేక్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో సుమారు 200 పైగా పరిశ్రమలు ఉన్నాయని వీటి పరిధిలో సుమారు 50వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారని, వీరు కాకుండా మున్సిపల్ ప్రైవేట్ సంస్థలో పనిచేసే కార్మికులు ఈ ఎస్సై పరిధిలో ఉన్నారని అన్నారు ప్రతినెలా కార్మికుల జీతాల నుండి ఈఎస్ఐ కార్పొరేషన్కు లక్షల రూపాయలు జమవుతున్న కార్మికుల ప్రయోజనం మాత్రం సున్నా అని అన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లాలంటే సంగారెడ్డి మియాపూర్ 200 కిలోమీటర్ల దూరం అన్నారు. సిద్దిపేట జిల్లాలో ఈఎస్ఐ కార్యాలయం, ఆసుపత్రి లేవని అన్నారు దీంతో కార్మికులు వైద్యం కు ప్రైవేట్ ఆస్పత్రిలో చేయించుకుంటున్నారని, ఈఎస్ఐ ద్వారా లబ్ధి పొందే సంక్షేమ పథకాలు, వేతనంతో కూడిన సెలవులు కోల్పోవడం జరుగుతుందని రెండు విధాల ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది అని అన్నారు. జిల్లా కార్మిక మంత్రి ఇన్చార్జి కాబట్టి ప్రత్యేక చొరవ తీసుకుని ఈఎస్ఐ కార్యాలయము ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఐలయ్య రాజు శివయ్య సురేష్



తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ వనభోజన మహోత్సవమును విజయవంతం చేయండి

- మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తున్న మాదిగ మేధావులు



ఇది కథ నిజం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామచంద్ర డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న మామిడితోటలో ఈ నెల 24న జరుగు మాదిగ వనభోజనాలకు మాదిగలు అధిక సంఖ్యలో పాలుగొని, తండోపతండలుగా బయలుదేరి విజయవంతం చేయాలని కోరుతూ సుజాతనగర్ అంబేద్కర్ నగర్, సీతంపేట, గరీబ్ పేట అంబేద్కర్ నగర్, రాఘవపురం, టేకులపల్లి, ముత్యాలంపాడు, రామరం అంబేద్కర్ నగర్ లలో మాదిగ పెద్దలను, మాదిక ఐక్యవేదిక నాయకులను, మాదిగ ప్రజా ప్రతినిధులను, మాదిగ మేధావులను, మాదిగ విద్యార్థులను, మాదిగ మహిళమణులను, ఆడపడుచులను, విద్యార్థి, విద్యార్థులను, యువకులను, మాదిగ శ్రేయోభిలాషులను కలుస్తూ వారికి ఆహ్వాన పత్రికలు కరపత్రాలను అందజేస్తూ మర్యాద పూర్వకంగా ఆహ్వానించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర శ్రీను, వేల్పుల భాస్కర్, చెదలవాడ సూరి, మోదుగు జోగారావు, కండె మహేష్, కుంపటి నాగరాజు, మురళి పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి లో కాంగ్రెస్ పార్టీ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట:శేరి సతీష్ రెడ్డి





- రూ.20 లక్షలతో నూతన డ్రైనేజీ పనులు
- ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు,నాణ్యతలో రాజీపడొద్దు: శేరి సతీష్ రెడ్డి
- బాలాజీనగర్ డివిజన్‌లో ఘనంగా శంకుస్థాపన

ఇది కథ నిజం న్యూస్

బాలాజీనగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్క్లేవ్‌లో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అడుగు పడింది. కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు శనివారం డివిజన్ కార్పొరేటర్ పి.శిరీష, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో సుమారు 280 మీటర్ల మేర ఈ పైపులైను పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా రాజీపడకూడదని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ప్రజాధనం వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పనుల కారణంగా స్థానికులకు ఇబ్బంది కలగకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.దశలవారీగా సమస్యల పరిష్కారం డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, నిధులు మంజూరు చేయించి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్లుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పుడు కొత్త లైన్ వేస్తుండటంతో ఊరట లభిస్తుందని బాలాజీ ఎన్క్లేవ్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వైష్ణవి, వాటర్ వర్క్స్ సిబ్బంది, బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్థ పోటీలు

ఇది కథ నిజం న్యూస్





ములకలపల్లి మండల కేంద్రంలో మండల ప్రఖండలో భగవద్గీత కంఠస్థ పోటీలు

డిసెంబర్ ఒకటో తారీకు గీత జయంతిని పురస్కరించుకొని ములకలపల్లి మండల స్థాయిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగినది. మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, పుల్లూరు వేణు బహుమతులు అందజేసి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీపీ జడ్పిహెచ్ఎస్ శిశు మందిర్ ఎంపీపిఎస్ పలు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధర్ సీత విభాగం సంఘటన కార్యదర్శి గడిదేసి వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యక్షులు బత్తుల సీతారాములు,కార్యదర్శి కీసరి భద్రం,పాఠశాల కమిటీ అధ్యక్షులు పద్దం నరసింహారావు,మాతృశక్తి మహిళలు రోశమ్మ పద్మావతి పిల్లల తల్లిదండ్రులు మరియు జిల్లా సామాజిక సమరసత ప్రముఖ గొడ్ల రాజు పాల్గొన్నారు

# ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలి: అయ్యప్ప స్వాములు

ఇది కథ నిజం న్యూస్



శేరిలింగంపల్లి డివిజన్, పాపిరెడ్డి కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని స్థానిక నివాసితులైన హనుమంతరావు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన శుభ సందర్భంగా అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారణలోని అయ్యప్ప స్వాములు విచ్చేసి పడిపూజా మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి సన్నిధిలోని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా హనుమంతరావు స్వామి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామిని దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు. శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఎన్నోనియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చేపట్టడం వలన ఆ స్వామి వారి కృపాకటాక్షాలు ఉంటాయని హరిహరసుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా సుభిక్షంగా ఉండేలా ఆ అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లుగా హనుమంతరావు కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు తెలియజేశారు.

# అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది : ఎమ్మెల్యే జారే

ఇది కథ నిజం న్యూస్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మొండివర్రె కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడిన ఇండ్లు, పునాది దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి, పునాది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి త్వరలోనే పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం శ్రీరామపురం, లింగాలపల్లి, జమేదార్ బంజర మందలపల్లి గ్రామపంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో ఇటీవల 47 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలియజేశారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా భావించి ప్రతి గ్రామాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో ఏ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ. అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ డం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ దం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ దం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ.150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్-సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.


# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత





దశాబ్ది కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదభరితంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి అస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా?



బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 S స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కేరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమానులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్లైంది.

